ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ఓం శ్రీ మాత్రే నమః ఓం శ్రీ శివాయ గురవే నమః

# రుక్మిణీ కల్యాణ లేఖ

పోతనామాత్య విరచిత భాగవతముపై ఆధ్యాత్మిక ప్రవచనముల సందర్భముగా
అందింపబడిన కానుక

1. ఏ నీ గుణముల కర్ణేంద్రియంబులు సోక
దేహ తాంపబులు తీరిపోవు
ఏ నీ శుభాకార మీక్షింప కన్నుల
కఖిలార్థ లాభంబు కలుగుచుండు
ఏ నీ చరణ సేవ లే ప్రొద్దు చేసిన
భువనోన్న తత్వంబు పొందకలుగు
ఏ నీల సన్నామమే ప్రొద్దు భక్తితో
దడవిన బంధ సంతతులు వ్రాయు
అట్టి నీ యందు నా చిత్త మనవరతము
నచ్చియున్నది నీ యాన నాన లేదు
కరుణజూడుము కంసారి, ఖల విదారి
శ్రీయుతాకార! మానినీ చిత్తచోర

2. ధన్యున్, లోక మనోభిరామ, కుల విద్యారూప తారుణ్య సౌ
జన్య, శ్రీ బలదాన శౌర్య కరుణా సంశోభితున్, నిన్నే
కన్యల్ కోరరు? కోరదే మును రమాకాంత లలామంబురా
జన్యా నేకప సింహ! నా వలననే జన్మించెనే మోహముల్

3. శ్రీయుత మూర్తి యో పురుష సింహము, సింహము పాలిసొమ్ము
గోమాయువు గోరుచందమున మత్తుడు, చైద్యుడు, నీ పదాంబు
ధ్యాయిని యైన నన్ను వడిదా గొనిపోయెద నంచునున్న వా
డా యధమాధమం డెరుగ డద్భుతమైన భవ త్ప్రతాపమున్

4. వ్రతముల్, దేవ గురు ద్విజన్మ బుధసేవల్ దానధర్మాదులన్
గత జన్మంబుల నీశ్వరున్ హరి జగత్కల్యాణు గాంక్షించి చే
సితి నేనిన్, వసుదేవ నందనుడు, నా చిత్తేశుడౌగాక ని
ర్జితులై పొందురుగాక సంగరములో చేదీశముఖ్యాధముల్

5. అంకిలి చెప్పలేదు చతురంగ బలంబుల తోడనెల్లియో
పంకజనాభ! నీవు శిశుపాల జరాసుతులన్ జయించి, నా
వంకకు వచ్చి రాక్షస వివాహమున్ భవదీయశౌర్యమే
యుంకువసేసి ! కృష్ణ! పురుషోత్తమ ! చే కొనిపొమ్ము వచ్చెదన్

6. లోపలి సౌధంబులో నర్తింపగ
తే వచ్చునే, నిన్ను తెత్తునేని
కావలి వారల కల బంధువుల జంపి
కాని తేరాదని కమలనయన
భావించితేని నుపాయంబు సెప్పెద
నాలింపు కులదేవ యాత్ర జేసి
నగరంబు వెలువడినగజాతకునుమ్రొక్క
బెండ్లికి మునువడ పెండ్లికూతురు
నెలమి మావారు పంపుదు రేను నట్లు
పురము వెలువడి యేతెంచి భూతనాథు
సతికి మ్రొక్కంగ నీవు ఆ సమయమందు
వచ్చి కొని పొమ్ము నన్ను న వార్యచరిత

7) ఘనులాత్మీయ తమోనివృత్తి కొరకై గౌరీశుమర్యాద
నెవ్వని పాదాంబుజ తోయమందు మునుగన్ వాంఛించినట్టినీ
యనుకంపన్ విలసింపనేని వ్రతచర్యన్, నూరుజన్మంబులన్
నిన్నే జింతించుచు ప్రాణముల్ విడచెదన్ నిక్కంబు ప్రాణేశ్వరా !

8) ప్రాణేశ ! నీ మంజు భాషలు వినలేని
కర్ణరంధ్రముల కలిమియేల
పురుషరత్నమ ! నీవు భోగింపగా లేని
తనులత వలని సౌందర్యమేల
భువన మోహన ! నిన్ను పొడగానగా లేని
చక్షు రింద్రియముల సత్త్వమేల
దయిత ! నీ యధరామృతం బానగా లేని
జిహ్వకు ఫలరస సిద్ధి యేల
నీ రజాతనయన ! నీ వనమాలికా
గంధమబ్బలేని ఘ్రాణమేల
ధన్యచరిత ! నీకు దాస్యంబు సేయని
జన్మయేల? యెన్ని జన్మములకు ?

9) నమ్మితి నామనంబున సనాతమలైన యుమామహేశులన్
మిమ్ము పురాణ దంపతుల మేలు భజింతు కదమ్మ ! మేటి పె
ద్దమ్మ, దయాంబురాశివి గదమ్మ, హరింబతి సేయుమమ్మనిన్
నమ్మిన వారి కెన్నడును నాశము లేదు గదమ్మ యీశ్వరీ !

Urgent



బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారిచే
'శ్రీకృష్ణ కర్ణామృతము' ప్రవచన సందర్భముగా జరిగిన
రుక్మిణీ కళ్యాణ శుభసందర్భము.

ఆదివారం, 25-5-2008 విశాఖపట్టణం


బ్రహ్మశ్రీ చాగంటి
(కాకినాడ) వారిచే



శ్లో ॥ ఆపదామపహర్తారం, దాతారం సర్వసంపదాం ।

లోకాభిరామం, శ్రీరామం, భూయోభూయో నమామ్యహమ్ ॥

సీతా ప్రింటర్స్, కాకినాడ. ఫోన్ : 2372933